**హీరోస్ ఎకర్ మెమోరియల్ వద్ద నమీబియా వ్యవస్థాపక పితామహులు మరియు మొదటి అధ్యక్షుడు అయిన డాక్టర్ సామ్ నుజోమాకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రధాన మంత్రి (జూలై 09, 2025)**

జూలై 09, 2025

హీరోస్ ఎకర్ మెమోరియల్ వద్ద నమీబియా యొక్క వ్యవస్థాపక పితామహులు మరియు మొదటి అధ్యక్షుడు అయిన డాక్టర్ సామ్ నుజోమాకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శ్రద్ధాంజలి ఘటించారు.

2. నమీబియా స్వాతంత్ర్య పోరాటం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఒక దూరదృష్టిగల నాయకునిగా డాక్టర్ సామ్ నుజోమాను ప్రధాన మంత్రి గుర్తు చేసుకున్నారు. స్వతంత్ర నమీబియా యొక్క మొదటి అధ్యక్షునిగా డాక్టర్ నుజోమా దేశ నిర్మాణం కోసం స్ఫూర్తిదాయకమైన కృషి చేశారు. ఆయన స్ఫూర్తి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ఇప్పటికీ ప్రేరణ కలిగిస్తూనే ఉంది.

3. డాక్టర్ సామ్ నుజోమా భారతదేశానికి గొప్ప స్నేహితునిగా ఉన్నారు. న్యూఢిల్లీలో 1986 లో నమీబియా [ఆ సమయంలో SWAPO] యొక్క మొట్టమొదటి దౌత్య మిషన్ స్థాపన సమయంలో ఆయన ఘనమైన ఉనికి భారతదేశ ప్రజల స్మృతి పథంలో ఎప్పటికీ నిలిచిపోతుంది.

**విండ్‌హోక్**

**జూలై 09, 2025**